క్లుప్తంగా

వ్యాసరచన పోటీల్లో విద్యార్థుల ప్రతిభ



వ్యాసరచన పోటీల్లో ప్రతిభ కనబర్చిన విద్యార్థినులను అభినందిస్తున్న డీఎస్పీ శ్రీకాంత్

గోకవరం: అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని తూర్పుగోదావరి జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో స్థానిక జ్ఞాన సరస్వతి విద్యానికేతన్ విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న పి.త్రిపుర, ఎ.ఇందిర వ్యాసరచన పోటీల్లో ప్రథమ, ద్వితీయ స్థానాలు సాధించి రాజమహేంద్రవరం ఆనం కళా కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో ప్రశంసా పత్రాలు, బహుమతులు అందుకున్నారు. ప్రతిభ కనబర్చిన విద్యార్థినులను ఆదివారం నార్త్ జోన్ డీఎస్పీ శ్రీకాంత్ ప్రత్యేకంగా అభినందించారు. విద్యార్థులు విద్యతో పాటు ఇతర అంశాల్లోనూ రాణించాలన్నారు. పాఠశాల చైర్మన్ కంచర్ల సూర్య ప్రకాష్, ఫౌండర్, డైరెక్టర్ బొడ్డేటి సురేష్, ఇతర ఉపాధ్యాయ సిబ్బంది విద్యార్థినులకు అభినందనలు తెలిపారు.

నూకాలమ్మ, పెద్దింట్లమ్మ ఆలయం ప్రారంభం

తొండంగి: గ్రామంలో నూకాలమ్మ, పెద్దింట్లమ్మ అమ్మవార్ల నూతన ఆలయ ప్రారంభోత్సవం ఆదివారం ఘనంగా జరిగింది. గ్రామ దేవతల ఆలయాలు శిథిలావస్థకు చేరడంతో పాత ఆలయాలకు సమీపంలో దాతల సహకారంతో నూతన ఆలయాల నిర్మాణం చేపట్టారు. పనులు పూర్తికావడంతో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ప్రారంభోత్సవం నిర్వహించారు. ఆలయంలో నూకాలమ్మ, పెద్దింట్లమ్మ విగ్రహాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మధ్యాహ్నం భారీ అన్నసమారాధన జరిగింది. పరిసర గ్రామాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని అన్నప్రసాదం స్వీకరించారు.

మండల అధికారుల నంబర్లు

ఏలేశ్వరం:	
తహసీల్దార్	- 98499 03921
ఎంపీడీఓ కార్యాలయం	- 98493 36599
ఎంఈఓ	- 94942 10420
ఏపీఓ	- 70939 98217
ఏపీఎం	- 73373 16825
ఎస్సై	- 94409 04835
మండల వైద్యాధికారి	- 99662 06287
నగర పంచాయతీ కమిషనర్	- 96520 65430
మండల వ్యవసాయాధికారి	- 83310 56609
ఫారెస్టు రేంజర్	- 94403 28540
కిర్లంపూడి:	
తహసీల్దార్	- 98499 03886
ఎంపీడీఓ	- 91009 70617
ఎంఈఓ	- 90009 12335
ఎంఈఓ-2	- 98487 43433
ఏపీఓ	- 83744 46309
ఏపీఎం	- 96523 04151
ఎస్సై	- 94409 04834
కిర్లంపూడి వైద్యాధికారి	- 77024 41029
వీరవరం వైద్యాధికారి	- 89193 43269
గెద్దనాపల్లి వైద్యాధికారి	- 81066 28018
మండల వ్యవసాయాధికారి	- 83310 56601
కిర్లంపూడి పశువైద్యాధికారి	- 89580 44698
భూపాలపట్నం పశువైద్యాధికారి	- 95429 08025
వీరవరం పశువైద్యాధికారి	- 89789 41840
హౌసింగ్ ఏఈ	- 70939 30461
ఇంజినీరింగ్ అధికారి	- 97014 77778
కోటనందూరు:	
తహసీల్దార్	80088 03205
ఎంపీడీఓ	98496 63415
మండల వైద్యాధికారి	76750 32399
వ్యవసాయాధికారి	83310 56617
ఎంఈఓ-1	89856 02864
ఎంఈఓ-2	96529 81857
కోటనందూరు పశువైద్యాధికారి	86398 13895
పాతకొట్టాం పశువైద్యాధికారి	94919 34613
ఎస్సై	94409 00773

మామిడికి తెగుళ్ల బెడద

- ప్రతికూల వాతావరణంతో పూత ఆలస్యం
- పూత, పిందె దశలో ఆశిస్తున్న తామర పురుగు
- అప్రమత్తంగా లేకుంటే కాపుపై ప్రభావం
- యాజమాన్య పద్ధతులపై రైతులకు అవగాహన



బెండపూడిలో రైతులకు అవగాహన కల్పిస్తున్న జిల్లా ఉద్యానశాఖ అధికారులు



తామరపురుగు సోకిన మామిడి చెట్లను పరిశీలిస్తున్న తుని ఉద్యానశాఖాధికారి విజయలక్ష్మి



తెగులు ప్రభావంతో రంగు మారిన మామిడి కాయ, ఆకు

తొండంగి: మెట్టప్రాంతమైన తుని నియోజకవర్గం మామిడి సాగుకు ప్రసిద్ధి. ఈ ఏడాది ప్రతికూల వాతవరణం నేపథ్యంలో మామిడి పూత ఆలస్యం కావడంతో పంటను తెగుళ్లు ఆశిస్తున్నాయి. మండలంలోని బెండపూడి, పి.ఇ.చిన్నాయపాలెం తదితర ప్రాంతాల్లో పూత, పిందె దశలో ఉన్న మామిడి తోటలను తామర పురుగు తెగులు ఆశించింది. దీని నివారణపై మామిడి రైతులు దృష్టి సారించాలని తుని ఉద్యానవనశాఖాధికారి జి.విజయలక్ష్మి సూచించారు.

నియోజకవర్గంలో 3346 హెక్టార్లలో సాగు

తుని నియోజకవర్గంలో మెట్ట, తీరప్రాంతాల్లో కలిపి 3346 హెక్టార్ల విస్తీర్ణంలో మామిడితోటలు సాగు చేస్తున్నారు. తొండంగి మండలంలోని 847 హెక్టార్లు, కోటనందూరు మండలంలోని 359 హెక్టార్లు, తుని మండలంలోని 2140 హెక్టార్ల విస్తీర్ణంలో మామిడితోటలు సాగు చేస్తున్నారు. కొత్తపల్లి కొబ్బరి, సువర్ణరేఖ, బంగినపల్లి తదితర రకాల మామిడి చెట్లు ఎక్కువగా ఉన్నాయి. ప్రస్తుతం ఈ మామిడి తోటలన్నీ పూత దశ నుంచి పిందె, కాయ తయారీ దశలో ఉన్నాయి.

వాతావరణంలో మార్పులతో..

వాతావరణంలో మార్పుల కారణంగా మామిడికి పూత దశ నుంచి తేనే మంచు పురుగు, తామర పురుగు, పిండినల్లి, పక్షికన్ను తెగులు వంటి తెగుళ్ల అధికంగా సోకే అవకాశం ఉంది. ప్రస్తుతం మార్చి ప్రారంభం నుంచి ఉష్ణోగ్రత మార్పుల్లో భాగంగా పగటి ఉష్ణోగ్రతలు ఎక్కువగా ఉండటంతో పాటు రాత్రి వేళల్లో మంచు అధికంగా కురుస్తోంది. దీని వల్ల పూత మాడిపోవడంతో పాటు తామర పురుగు చెట్లకు ఆశించే అవకాశం ఉంది.

తామర పురుగు ఆశించే దశ

ప్రస్తుతం మామిడి చెట్లు పూత విచ్చుకుని పిందె, కాయ తయారయ్యే దశలో ఉన్నాయి. ఈ దశలో చెట్లకు వచ్చే చిగురు, పూత విచ్చుకున్న అనంతరం వచ్చే పిందె మీద తామర పురుగులు చేరి రసాన్ని పీల్చి వేస్తాయి. దీని వల్ల ఆకులు ఎండిపోయి రాలిపోతాయి. ఆకులు వక్కరంగులోకి మారడంతో పాటు కాయలపై కూడా రాగిమచ్చలు ఏర్పడతాయి. దీని వల్ల చెట్టు మామిడి కాయ కాపుపై తీవ్ర ప్రభావం పడుతుంది.

తెగులు నివారణకు చర్యలు

మామిడి చెట్ల కొమ్మలకు తామర పురుగు తెగులు సోకితే ఆకుల రంగు మారుతుంది. రైతులు వెంటనే గుర్తించి ఉద్యానవనశాఖాధికారులను సంప్రదించాలి. థయోమెథాక్సామ్ 0.3 గ్రాములు లేదా స్పైనోశాథ్ 0.4 మిల్లీలీటర్లు, లేదా ప్రోఫినోపాస్ 2 మిల్లీలీటర్లు లేదా అసిటామిప్రిడ్ ఒక గ్రాము చొప్పున లీటరు నీటిలో కలిపి పిచికారీ చేయాలి. మామిడి పిందెలు నిమ్మకాయ సైజులో ఉన్నప్పుడు కవర్లను తొడగాలి. అధికంగా పూత పిందె రాలుతున్నప్పుడు ప్లానోఫిక్స్ 2 మిల్లీలీటర్లు 10 లీటర్ల నీటికి కలిపి ఉదయం, సాయంత్రం పిచికారీ చేయాలి. జీవన ఎరువులను 250 గ్రాముల చొప్పున పశువుల కంపోస్టు ఎరువులో కలిపి చెట్టు మొదళ్లలో వేయడం వల్ల చెట్టుకు అవసరమైన పోషకాలు అందుతాయి. కాయపెరిగే దశలో 13:0:45 ఫాడర్ లీటరు నీటికి పది గ్రాముల చొప్పున, యూరియా ఐదు గ్రాములు కలిపి పిచికారీ చేయాలి. తామర పురుగు తెగులుపై రైతులు అప్రమత్తంగా ఉండాలని ఉద్యాన అధికారులు సూచిస్తున్నారు.



తామర పురుగు సోకడంతో రంగు మారిన మామిడి చెట్టు కొమ్మలు

నివారణపై రైతులు దృష్టి సారించాలి



మెట్ట ప్రాంత గ్రామాలైన బెండపూడి, రావికంపాడు, పి.ఇ.చిన్నాయపాలెం తదితర ప్రాంతాల్లో తామర పురుగు తెగులు సోకిన మామిడి చెట్లను గుర్తించాం. రైతులు తమకు తోచిన మందులు పిచికారీ చేయకుండా ఉద్యాన అధికారులు సూచించిన మందుల వినియోగించాలి. తామర పురుగు తెగులు నివారణపై దృష్టి సారించాలి. అశ్రద్ధ చేస్తే కాపుపై తీవ్ర ప్రభావం పడుతుంది. తద్వారా రైతులు నష్టపోయే ప్రమాదం ఉంది.

– జి.విజయలక్ష్మి, ఉద్యాన అధికారి, తుని

20 ఎకరాల్లో సాగు చేస్తున్నాను



నేను బెండపూడిలో 20 ఎకరాల్లో మామిడి సాగు చేస్తున్నాను. మా తోటల్లో కొన్ని చెట్లకు తామర పురుగు తెగులు సోకింది. దీనిపై ఉద్యానవనశాఖాధికారులకు సమాచారం అందిస్తే వచ్చి పరిశీలించారు. తెగులు నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు. అధికారుల సూచనల మేరకు మందులు పిచికారీ చేస్తున్నాను. క్రమంగా తెగులు తగ్గి కొమ్మలు సాధారణ రంగులోకి వస్తున్నాయి.

– సాధనాల చిన్నస్వామి, మామిడి రైతు, బెండపూడి

రామాలయం పునర్నిర్మాణానికి శంకుస్థాపన



రామవరంలో శంకుస్థాపన చేస్తున్న మాజీ మంత్రి తోట నరసింహం

జగ్గంపేట: మండలంలోని రామవరం పంచాయతీ సమీపంలో రామాలయం పునర్నిర్మాణానికి ఆదివారం వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి, మాజీ మంత్రి తోట నరసింహం శంకుస్థాపన చేశారు. ఆలయ కమిటీ సభ్యులతో మాట్లాడారు. ఆలయ నిర్మాణానికి సహకరిస్తామని తెలిపారు. కార్యక్రమంల వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు రావుల గణేష్‌రాజా, స్థానిక నేత అడబాల వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

పరిసరాలు పరిశుభ్రంగా ఉంటేనే ఆరోగ్యం



గౌరంపేటలో దోమల నివారణకు ఫాగింగ్ చేస్తున్న పంచాయతీ కార్మికులు

శంఖవరం: పరిసరాలు పరిశుభ్రంగా ఉంటేనే ప్రజలందరూ ఆరోగ్యంగా ఉంటారని గౌరంపేట సర్పంచ్ రామిశెట్టి ఏసుబాబు అన్నారు. మండలంలోని గౌరంపేటలో ఆదివారం ప్రత్యేక పారిశుధ్య డ్రైవ్ నిర్వహించారు. పంచాయతీ సిబ్బంది రోడ్లకు ఇరువైపులా ఉన్న చెత్త, వ్యర్థాలను తొలగించారు. డ్రైన్లలో పూడిక తీసి గ్రామం నలుమూలల బ్లీచింగ్ చల్లారు. వాటర్ ట్యాంక్‌లో బ్లీచింగ్ వేసి శుభ్రం చేశారు. దోమల నివారణకు ఫాగింగ్ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ ఏసుబాబు మాట్లాడుతూ గ్రామం పరిశుభ్రతే లక్ష్యంగా అధికారులు పని చేయాలని సూచించారు.

నేటి నుంచి వెంకన్న కల్యాణోత్సవాలు

- తాళ్లూరు జీయ్యన్న మఠంలో ఏర్పాట్లు పూర్తి
- పెత్తనం చెలాయిస్తున్న స్థానిక నాయకులు
- దేవదాయశాఖ నిబంధనలకు తూట్లు



తాళ్లూరులో భక్తులు స్నానాలు ఆచరించే గజేంద్ర పుష్కరిణి

గండేపల్లి: తాళ్లూరు జీయ్యన్న మఠంలో వేంచేసిన వేంకటేశ్వరస్వామి వార్షిక దివ్య కల్యాణ మహోత్సవాలు సోమవారం నుంచి ప్రారంభం కానున్నాయి. ఈ మేరకు ఏర్పాట్లు పూర్తి చేశారు. భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించే బాధ్యతను దేవదాయశాఖ గ్రామస్తుల చేతిలో పెట్టింది. గ్రామంలో కొందరు నాయకులు నచ్చిన వారికి విద్యుత్ దీపాల ఏర్పాటు, పూల అలంకరణ, వాయిద్యాల ఏర్పాట్లను వారి అనుయాయులకే ఇవ్వడంతో ఉత్సవాల నిర్వాహణపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. స్వామివారి కల్యాణానికి అయ్యే ఖర్చంతా బయట వ్యవహారాలకే తప్ప స్వామివారికి ఏమి ముట్టడం లేదని అర్చకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. భక్తుల సహాయ సహకారాలతో స్వామివారికి వస్త్రాలు, అలంకరణకు కావాల్సిన సామగ్రి, పిండి వంటలను తామే తయారు చేయించి స్వామివారికి నివేదిస్తున్నట్టు అర్చకులు చెబుతున్నారు. ఇందు నిమిత్తం దేవదాయశాఖ నుంచి ఒక్క రూపాయి కూడా అందడం లేదని స్పష్టం చేశారు. స్వామివారి కల్యాణాన్ని పురస్కరించుకుని ఆలయానికి రంగులు వేయకపోవడం ఏమిటని పలువురు ప్రశ్నిస్తున్నారు. ప్రహరీకి సున్నం వేయించి మమ అనిపించారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

పుష్కరిణిలో పాత నీరే..

స్వామివారి సన్నిధిలోని గజేంద్ర మోక్ష (కోనేరు) పుష్కరిణిలో పుణ్యస్నానాలు వేలాది మంది పుణ్యస్నానాలు ఆచరిస్తారు. ఏటా మాదిరిగానే ఈ ఏడాది కూడా పుష్కరిణిలో నీరు తొలగించకుండా నాచుపట్టి దుర్గంధభరితంగా ఉన్న నీటిలోనే బ్లీచింగ్ చల్లించి, పాత నీరు ఉండగానే కొత్త నీటిని పెట్టారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. పుష్కరిణిలో బ్లీచింగ్ ఉన్నంతసేపు స్వచ్ఛమైన నీరులా కనిపించి, బ్లీచింగ్ కరిగిపోయిన అనంతరం నీటిపై నాచు తెట్టుతెట్టులుగా తెలిపోతోంది.

సర్వదర్శనం

భక్తులకు ఉచితంగా సర్వదర్శనం కల్పించాల్సి ఉండగా గ్రామ నాయకులు అనధికారకంగా పాటలు నిర్వహించి టిక్కెట్లు పెట్టినట్టుగా తెలుస్తోంది. ఈ విషయమై ఆలయ ఈఓ ఉండమట్ల రాజేష్‌ను వివరణ కోరగా ఆలయ అభివృద్ధి కమిటీ నాయకులు సూచనల మేరకు ఏర్పాట్లు చేశామన్నారు.



తాళ్లూరులో బందోబస్తు ఏర్పాట్లపై సిబ్బందితో మాట్లాడుతున్న డీఎస్పీ

కాగా పెద్దాపురం డీఎస్పీ శ్రీహరి రాజు ఆధ్వర్యంలో సీఐ వైఆర్కే శ్రీనివాస్, ఎస్సైలు యువి శివనాగ బాబు, రఘునాథబాబు, సతీష్, సిబ్బంది బందోబస్తు నిర్వహించనున్నారు.

సత్తెమ్మతల్లికి ప్రత్యేక పూజలు



ఒమ్మంగిలో సత్తెమ్మతల్లిని దర్శించుకుంటున్న భక్తులు

ప్రత్తిపాడు రూరల్: మండలంలోని ఒమ్మంగిలో సత్తెమ్మతల్లి ఆలయ వార్షికోత్సవం ఆదివారం ఘనంగా జరిగింది. పండితులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్థానిక, పరిసర ప్రాంతాలకు చెందిన భక్తులు అమ్మవారిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. మధ్యాహ్నం ఆలయ ప్రాంగాణంలో భారీ అన్నదానం నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని అన్నప్రసాదాన్ని స్వీకరించారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ రామిశెట్టి బులిరామకృష్ణ, సొసైటీ మాజీ చైర్మన్ కొప్పన గంగారావు తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన జాతీయస్థాయి ఫెస్ట్

గండేపల్లి: సూరంపాలెం ఆదిత్య యూనివర్సిటీలో రెండు రోజుల పాటు జరిగిన జాతీయ స్థాయి టెక్నికల్ ఫెస్ట్ ఆదివారంతో ముగిసినట్టు డిప్యూటీ ప్రో చాన్సలర్ ఎం.శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఈ ఫెస్ట్‌లో దేశవ్యాప్తంగా వివిధ ఇంజినీరింగ్ కళాశాలల నుంచి 190 మంది విద్యార్థులు పాల్గొన్నారని చెప్పారు. కార్యక్రమంలో వైస్ చాన్సలర్ ఎంబీ శ్రీనివాస్, ప్రో వైస్ చాన్సలర్ ఎస్.రమాశ్రీ, రిజిస్ట్రార్ జి.సురేష్ తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా వేంకటేశ్వరస్వామి ఆలయ ప్రతిష్ఠ



దానవాయిపేటలో వేంచేసిన వేంకటేశ్వరస్వామి

జగ్గంపేట: మండలంలోని కాట్రావులపల్లిలో శ్రీదేవి, భూదేవి సమేత వేంకటేశ్వర స్వామి ఆలయ పునఃప్రతిష్ఠ ఆదివారం వైభవంగా జరిగింది. కాట్రావులపల్లి జమీందార్ వంశానికి చెందిన నాలుగో తరం వారసులు శ్రీరాజాదా మెర వెంకటసీతారామారావు బహుదూర్, ఆయన సతీమణి ఆశాప్రియదర్శిని దంపతులు ఆధ్వర్యంలో విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమం జరిగింది. మాజీ మంత్రి, వైఎస్సార్ సీపీ జగ్గంపేట ఇన్‌చార్జి తోట నరసింహం, టీడీపీ జిల్లా అధ్యక్షుడు జ్యోతుల నవీన్‌కుమార్, నియోజకవర్గ జనసేన ఇన్‌చార్జి తుమ్మలపల్లి రమేష్ స్వామివారిని దర్శించుకున్నారు. పండితులు పాణింగపల్లి సత్యపవన్ కుమార్, సుదర్శనం నాగసీతారామాచార్యులు స్వామివారికి ప్రత్యేక పూజలు చేసి విగ్రహాన్ని ప్రతిష్ఠించారు. 150 సంవత్సరాల చరిత్ర కలిగిన ఆలయం పూర్తిగా దెబ్బతినడంతో గ్రామస్తులు సుమారు రూ.కోటితో ఆలయాన్ని పునర్నిర్మించారు. అధిక సంఖ్యలో భక్తులు స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

19 నుంచి వేంకటేశ్వరస్వామి ఆలయ వార్షికోత్సవాలు

తొండంగి: మండలంలోని దానవాయిపేట బీచ్ రోడ్డులో వేంచేసిన శ్రీదేవి, భూదేవి సమేత వేంకటేశ్వర స్వామి ఆలయ దశమ వార్షికోత్సవాలను ఈ నెల 19 నుంచి 23 వరకూ నిర్వహించనున్నట్టు ఉత్సవ కమిటీ నిర్వాహకుడు మడదా ప్రభాకరరావు ఆదివారం తెలిపారు. దాతల సహకారంతో పండితుడు అగ్నిహోత్రం రంగాచార్యుల ఆధ్వర్యంలో వైదిక కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. ఉత్సవాల్లో భాగంగా 19న అంకురార్పణ, 20న నవగ్రహారాధన, 21న పంచామృతాభిషేకాలు, 22న ప్రత్యేక హోమం, అన్నసమారాధన, సాంస్కృతిక కార్యక్రమాలు, 23న స్వామి, అమ్మవార్ల గ్రామోత్సవంతో వార్షికోత్సవాలు ముగుస్తాయని తెలిపారు. ఈ మేరకు ఆలయం వద్ద ఏర్పాట్లు పూర్తి చేసినట్టు తెలిపారు.

వైఎస్సార్ సీపీ విజయమే లక్ష్యం



గజ్జనపూడిలో వైఎస్సార్ సీపీ నాయకులతో మాట్లాడుతున్న ముద్రగడ గిరిబాబు

ప్రత్తిపాడు రూరల్: వైఎస్సార్ సీపీ విజమయే లక్ష్యంగా పార్టీ శ్రేణులు కష్టపడి పని చేయాలని ఆ పార్టీ ప్రత్తిపాడు నియోజకవర్గ కో ఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబు సూచించారు. మండలంలోని శరభవరం, గజ్జనపూడి గ్రామాల్లో ఆయన ఆదివారం పర్యటించారు. గజ్జనపూడిలో గ్రామ సర్పంచ్ గౌనగాల అప్పలరాజు నివాసంలో పార్టీ నేతలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గిరిబాబు మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో పార్టీ బలోపేతానికి ప్రతిఒక్కరూ కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ రామిశెట్టి బులిరామకృష్ణ, పార్టీ నాయకులు గారా రమణ, గువేరా, రామిశెట్టి దొరబాబు, గుడాల వెంకటరత్నం తదితరులు పాల్గొన్నారు.

పనులు పూర్తయ్యేదెప్పుడో ?

- తాళ్లూరులో ఏడాదిగా నిలిచిపోయిన గురుకుల పాఠశాల నిర్మాణ పనులు
- అద్దె భవనంలోనే పాఠశాల నిర్వహణ
- తీవ్ర ఇబ్బందులు పడుతున్న విద్యార్థులు



తాళ్లూరులో అసంపూర్తిగా నిలిచిన గురుకుల పాఠశాల భవన నిర్మాణం



భవన నిర్మాణానికి వేసిన శిలాఫలకం

తుని రూరల్: తాళ్లూరులోని మహాత్మ జ్యోతిబాఫూలే ఆంధ్రప్రదేశ్ వెనుకబడిన తరగతుల సంక్షేమ గురుకుల బాలుర పాఠశాల విద్యార్థులు సొంతగూటికి ఎప్పుడు చేరుతారో తెలియని పరిస్థితి నెలకొంది. మనబడి నాడు-నేడు ఫేజ్ 2లో భాగంగా రూ.1.11 కోట్లతో చేపట్టిన నిర్మాణ పనులు ప్రభుత్వం మారడంతో అర్థాంతరంగా నిలిచిపోయాయి. సంవత్సరం నుంచి పనులు నిలిచిపోయినా పట్టించుకునే నాదుడే కానరావడం లేదు.

2019లో ఏర్పాటు

2019 ఫిబ్రవరిలో ఆఘమేఘాల మీద ఎస్.అన్నవరంలో అద్దె భవనంలో మహాత్మ జ్యోతిబాపూలే ఆంధ్రప్రదేశ్ వెనుకబడిన తరగతుల సంక్షేమ గురుకుల బాలురు పాఠశాలను ఏర్పాటు చేశారు. అప్పటి నుంచి ఐదు సంవత్సరాలు అక్కడే కొనసాగింది. 2022లో అప్పటి సాంఘికశాఖ మంత్రి చెల్లుబోయిన శ్రీనివాసవేణుగోపాలకృష్ణ గురుకుల పాఠశాలను సందర్శించి అద్దె భవనంలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను చూశారు. దీంతో సొంత భవనం నిర్మించేందుకు రూ.1.11 కోట్లను మనబడి నాడు-నేడు ఫేజ్-2లో విడుదల చేశారు. అదే సంవత్సరం డిసెంబర్ 29న అప్పటి రోడ్లు, భవనాలశాఖ మంత్రి దాడిశెట్టి రాజా తాళ్లూరు గ్రామ సమీపంలో స్థలాన్ని కేటాయించి, భవన నిర్మాణానికి భూమి పూజ, శంకుస్థాపన చేశారు. తర్వాత టెండర్ ప్రక్రియ పూర్తవడంతో కాంట్రాక్టర్ 2023లో పనులు ప్రారంభించారు. పునాదులు, పిల్లర్లు, సన్‌సైడ్ లెవెల్‌కు పనులు చేరుకున్నాయి. అదే సమయంలో 2024 సార్వత్రిక ఎన్నికలు జరగడం, ప్రభుత్వం మారింది. ప్రస్తుత ప్రభుత్వం బిల్లులు చెల్లిస్తుందో లేదోనన్న అనుమానంతో కాంట్రాక్టర్ నిర్మాణ పనులు నిలిపివేసినట్టు తెలుస్తుంది. పనులు నిలిచిపోయి సంవత్సరం అవుతున్నా అధికారులు, ప్రజాప్రతినిధులు పట్టించుకోలేదు. దీంతో అద్దె భవనంలోనే విద్యార్థులు నెట్టుకొస్తున్నారు. ఇటీవల అద్దె భవనం ఖాళీ చేయించడంతో జగన్నాథగిరి సమీపంలో మరో ప్రైవేట్ అద్దె భవనంలోకి మహాత్మ జ్యోతిబాపూలే ఆంధ్రప్రదేశ్ వెనుకబడిన తరగతుల సంక్షేమ గురుకుల బాలురు పాఠశాలను మార్చారు. ఈ పాఠశాలలో మూడు వందల మంది వరకు విద్యార్థులు పదో తరగతి వరకు చదువుతున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు, ప్రజా ప్రతినిధులు స్పందించి భవన నిర్మాణాన్ని పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని విద్యార్థులు కోరుతున్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



ఏలేశ్వరంలో 60 ఏళ్ల తరువాత కలుసుకున్న పూర్వ విద్యార్థులు

ఏలేశ్వరం: పదేళ్లు, ఇరవై ఏళ్లు కాదు ఏకంగా 60 ఏళ్ల క్రితం చదువుకున్న వారంతా పట్టణంలో ఆదివారం కలుసుకున్నారు. ఏలేశ్వరంలో 1965 బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థులు స్థానిక సామంతుల వారి వీధిలో సామంతుల కిత్తయ్య ఇంటి వద్ద ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. పూర్వ విద్యార్థి అలమండ నాగేంద్రకుమార్, నూకల అరుణశ్రీ ఆధ్వర్యంలో వీరంతా కలుసుకుని గత జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. అప్పట్లో తాము చేసిన అల్లరి చేష్టలను గుర్తు చేసుకుని భావోద్వేగానికి గురయ్యారు. అనంతరం తమకు విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయుడు ఉద్దగిరి సోమరాజు మాస్టారును ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో అలమండ రాజరాజేశ్వరి, తాళ్లూరి గొల్లాజీరావు, సామంతుల రామలక్ష్మణులు, వరుపుల చిట్టిబాబు, కొట్టేడి రాయుడు, రొంగల సూర్యారావు తదితరులు పాల్గొన్నారు.